GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
ఆదివారం 17-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





# జనగణన సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

- ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి..
- జూన్ 24 నుంచి జులై 25 వరకు ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ఇంటింటి సర్వే నిర్వహణ...
- ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి...
- ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి...
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

2లో

**యాదాద్రి జిల్లా,మే 16, క్రైమ్ మిర్రర్ :**

జిల్లాలో జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతి, ఇంటింటి ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి ,ఆర్డీఓ కృష్ణా రెడ్డితో కలిసి హాజరయ్యారు ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నారన్నారు. ఈ సమయంలో బీఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించి, ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరిస్తారన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో త్వరితగతిన మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.జూన్ 15 నుంచి 22 వరకు ఈ ఎస్ఐఆర్ ఇంటింటి సర్వే ప్రక్రియ ప్రారంభానికి ప్రణాళికాబద్ధంగా సిద్ధంగా ఉండాలని, జూన్ 24న ప్రారంభమయ్యాక బిఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి, ఫారాలను

# విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి

- ప్రతి విద్యార్థికి మంచి విద్యను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం...
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి
- విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం..
- యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు
- ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి...
- జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ

8లో




# ప్రతిపక్షాల ఆరోపణల నడుమ వేగవంతంగా సాగుతున్న వడ్ల కొనుగోలు ప్రక్రియ

- బార్‌దాన్ కొరతతో రైతుల ఆందోళన
- కాంగ్రెస్ నాయకుల చొరవతో కొనుగోళ్లకు ఊతం



9లో

# యుద్ధప్రాతిపదికన మొక్కజొన్న బస్తాలు తరలించాలి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రాష్ట్ర మంత్రులు అధికారుల సమీక్షా రివ్యూ సమావేశాలు తర్వాత కూడా మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి మార్పులు లేవు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ అన్నారు. శనివారం కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి, ముచ్చర్ల లింగాల కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించి రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ కామేపల్లి మండలం కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న రైతులు నెలల తరబడి పడిగాపులు కాసి ఇబ్బందులు తాళలేక క్వింటాళ్ల కు 1700 రూపాయలు కి అతితక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు విక్రయించారు అని ప్రవైట్ వ్యాపారులకు లారీలు అందుబాటులో ఉంటున్నాయి, ఆన్లైన్ సమస్యలు లేవు అదే రైతు రైతు బస్తాలు తరలింపు కు లారీలు రావు అరోకర గా లారీలు వచ్చి బస్తాలు గోదాములు కు బస్తాలు తరలింపు చేసిన పది పన్నెండు రోజులు కూడా దిగుమతి కావడం లేదు అన్నారు ముచ్చర్ల గోదాములు దగ్గర కొనుగోలు కేంద్రం లో రైతులు మొక్కజొన్న బస్తాలు ఉంటే



హుస్నాబాద్ కు తరలింపు కు ట్రక్ సిట్ రాస్తున్నారు అని అన్నారు లారీలు రోజులు తరబడి పడిగాపులు కాయలేక మొక్కజొన్న బస్తాలు తరలింపు కు ముందుకు రావడం లేదని అన్నారు మొక్కజొన్న వరి ధాన్యం బస్తాలు తరలింపు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు అంబటి శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ వీరభద్రం పుల్లయ్య ఉపేందర్ రైతులు పాల్గొన్నారు

# సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ సేవకు ఉపయోగించాలి

### కృత్రిమ మేధస్సుని సృజనాత్మకంగా వినియోగిస్తే ప్రపంచ స్థాయి అవకాశాలు

### జ్ఞానంతో కూడిన సాంకేతికత అపరిమిత అవకాశాలను కల్పిస్తుంది

### విద్యా వారోత్సవాలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. ప్రసాద్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** విద్యా వారోత్సవాల సందర్భంగా బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రసాద్ ఆధ్వర్యంలో సంకల్ప్ ఫ్యూచర్‌టెక్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు విద్యారంగంపై చూపుతున్న ప్రభావం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిపుణులు ఏఐ యొక్క ప్రాధాన్యత, భవిష్యత్ ఉపాధి అవకాశాలు, డిజిటల్ నైపుణ్యాల అవసరం మరియు ఆధునిక విద్యా విధానాల్లో టెక్నాలజీ పాత్రపై వివరణాత్మకంగా వివరించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని వివిధ ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్ ప్రపంచాన్ని నడిపించేది జ్ఞానం మరియు సాంకేతికత అని, ఏఐ ను సృజనాత్మకంగా వినియోగించుకోవడం ద్వారా విద్యార్థులు ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు అని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డా. రాజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు టెక్నాలజీని కేవలం వినోదం కోసం కాకుండా విజ్ఞానం మరియు ఉపాధి అవకాశాల కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా. రామరాజ్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు భవిష్యత్తుకు కాదని అది వర్తమానమని పేర్కొంటూ, ఆధునిక విద్యా విధానాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. కార్యక్రమ నిర్వాహకురాలు కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా. జ్యోతి మాట్లాడుతూ కృత్రిమ మేధస్సును ఉపయోగించే మనుషులు ఉపయోగించని ఇతరులను భర్తీ చేస్తారని ప్రసిద్ధ వ్యాఖ్యను ఉదహరిస్తూ, విద్యార్థులు కొత్త సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకుని భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు సిద్ధం కావాలని సూచించారు. అలాగే జ్ఞానంతో కూడిన సాంకేతికత అపరిమిత అవకాశాలను కల్పిస్తుందని పేర్కొంటూ, విద్యార్థులు సృజనాత్మకత, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు డిజిటల్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు. ఎన్‌ఎస్‌ఎస్




కోఆర్డినేటర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ సేవకు ఉపయోగించుకోవాలని, ఏఐ ద్వారా సామాజిక బాధ్యత మరియు సేవా భావం పెంపొందించుకోవచ్చని తెలిపారు. స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహరాజ్ మాట్లాడుతూ, క్రీడలు మరియు టెక్నాలజీ కలయిక విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడుతుందని, ఏఐ ఆధారిత శిక్షణా విధానాలు భవిష్యత్ క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు. ఇంగ్లీష్ విభాగాధిపతి డా. రేవతి మాట్లాడుతూ ఏఐ ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్, భాషా అభ్యాసం మరియు సృజనాత్మక రచనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు భాషా పరిజ్ఞానాన్ని సాంకేతికతతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఫిజిక్స్ విభాగానికి చెందిన డా. కిరణ్మయి మాట్లాడుతూ ఆధునిక శాస్త్ర సాంకేతిక అభివృద్ధిలో ఏఐ కీలక పాత్ర పోషిస్తోందని, పరిశోధన మరియు ఆవిష్కరణల రంగంలో విద్యార్థులు ముందుకు రావాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. రాజ్‌కుమార్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా. రామరాజ్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్లు వెంకటరెడ్డి, డా. జ్యోతి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహరాజ్, విభాగాధిపతి డా. రేవతి, డా. కిరణ్మయి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జనగణన సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

పంపిణీ చేయాలన్నారు. ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్‌ఓ ఎవరో తెలిసేలా, వారి పేరు, మొబైల్ నంబర్, పోలింగ్ కేంద్రం వివరాల గురించి చర్యలు తీసుకోవాలని, విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ముఖ్యంగా వీఐపీ, వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రముఖుల పేర్లు తప్పాయనే సంచలన వార్తలు రాకుండా చూడాలన్నారు. ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ, సమావేశాల మినిట్స్‌ను భద్రపరచాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై బూత్ లెవల్ అధికారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే ఐటీ బృందానికి ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని, బీఎల్‌ఓలు మొబైల్యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఒకే కుటుంబ సభ్యుల పేర్లు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనలో పంచాయతీ నిధుల దుర్వినియోగం..?

### పంచాయతీ కార్యదర్శులపై మండల ప్రజల ఆరోపణలు

**క్రైమ్ మిర్రర్ (మాడ్గుల ప్రతినిధి):** మాడ్గుల మండలంలోని గ్రామ పంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన సమయంలో పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లకు డీజిల్ ఖర్చు పేరుతో గతంలో సర్పంచ్‌ల హయాంలో ఉన్న ఖర్చుల కంటే రెండింతలు బిల్లులు చూపించి నిధులు విత్‌డ్రా చేశారని విమర్శిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు కుమ్మక్కై అధిక బిల్లులు సృష్టించి గ్రామ పంచాయతీ నిధులను స్వాహా చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే గ్రామాల్లో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల మరమ్మతులు, వీధి లైట్ల నిర్వహణ పేర్లతో వేల రూపాయల బిల్లులు చూపించి నూతన సర్పంచ్‌లకు సమాచారం లేకుండానే నిధులు ఖర్చు చేశారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ పంచాయతీల ఖాతాల్లో జరిగిన లావాదేవీలపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, నిధుల దుర్వినియోగానికి పాల్పడిన పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** తెలంగాణ ప్రభుత్వం యువజన సేవలు మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా 18 మే 2026 నుండి 23 మే 2026 వరకు యువజన మరియు క్రీడల అంశంపై జిల్లా మరియు మండల స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి .మండల స్థాయిలో 18 మే 2026 న వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వలిగొండలో ఉదయం 6:30 గంటలకు దివ్యాంగులు మరియు సాధారణ ప్రజల కోసం యోగా, ధ్యాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.అనంతరం ఉదయం 7:00 గంటలకు 2 కి.మీ వాక్‌థాన్ నిర్వహించబడుతుంది.మండల స్థాయిలో 22 మే 2026 న యువజన వాలంటీర్లు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వలిగొండ లోని క్రీడా మైదానాలు,ఓపెన్ గ్రౌండ్లు,పార్కులు, చెరువులు సామాజిక ప్రదేశాలలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపడతారు.క్రీడా మైదానాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.స్థానిక స్వచ్ఛంద సంస్థలు ఎన్ జి ఓ ఎస్ జాతీయ రాష్ట్ర యువజన పురస్కార గ్రహీతలు,చురుకైన యువజన సంఘాలు, దివ్యాంగులు మరియు ప్రజలు, అధికారులు ఈ కార్యక్రమాలలో పాల్గొనివిజయవంతం చేయాలని కోరుతున్నారు.

## నస్తూరిపల్లి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

- లారీని ఢీకొన్న కారు..ముగ్గురికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులను మహాదేవపూర్ ఆస్పత్రి నుంచి ఎంజీఎంకు తరలింపు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం-మహాదేవపూర్ మధ్య నస్తూరిపల్లి గ్రామ క్రాస్ సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మహాదేవపూర్ వైపు నుంచి కాటారం దిశగా ఇసుక లోడుతో వెళ్తున్న హైదరాబాదు చెందిన లారీని ఎదురుగా కాళేశ్వరం వైపు వెళ్తున్న మారుతి సుజుకి కారు అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారు రేగొండ మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన సబ్బిడి సురేందర్ రెడ్డి (42), కిరణ్ (27), సబ్బిడి రవీందర్ రెడ్డి (60) గా గుర్తించారు. సురేందర్ రెడ్డి కారు డ్రైవర్ మరియు యజమాని అని సమాచారం. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా మహాదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి పంపించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విపరీతమైన ధరలు.....సామాన్యులపై భారం

- పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదలపై మునుగోడులో సిపిఐ నిరసన



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్యులపై భారాన్ని మోపి కేంద్ర బీజేపీ సర్కార్ నడ్డి విరుస్తున్నదని సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం ఆరోపించారు.పెట్రోల్ డీజిల్ ధరలు పెంపుకు నిరసనగా సిపిఐ ఆధ్వర్యములో అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు.. గురిజ రామచంద్రం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం. పెట్రోల్ డీజిల్ పై విపరీతంగా ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై భారాన్ని మోపుతూ నడ్డి విరుస్తూ.తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రతి ఎన్నికల సందర్భంగా మేము పెట్రోల్ డీజిల్ పై ఎటువంటి ధరలు పెంచమని అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మిస్తూ ఎన్నికలు అయిపోయిన వెంటనే రేట్లు పెంచుతూ మోసం చేస్తున్నారనీ మండిపడ్డారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగినాయి కాబట్టి ఇక్కడ కూడా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచుతున్నామని మాట్లాడుతున్న బిజెపి కేంద్ర సర్కార్ అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ తగ్గినప్పుడు ఎందుకు ఇక్కడ ధరలు తగ్గించలేదో సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు.శ్రమను నమ్ముకుని బతుకుతున్న ప్రజల అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాదిమంది ప్రజలు కనీస వేతనం పొందలేని పరిస్థితుల్లో ప్రభుత్వ విధానాలు ఉన్నాయి అని.ధరల పెరగటం మూలంగా వారి రోజువారి జీవితాన్ని ప్రమాదంలోకి ఎట్ల పడుతుందని వారన్నారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగూరి నరసింహ, ఏ ఐ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, చల్మెడ సర్పంచ్ బండమీది యాదయ్య,మాధగోని సత్యమ్మ, గోసుకొండ లింగయ్య, ఉప్పునుతల రమేష్,దుబ్బ వెంకన్న.బెల్లం శివయ్య ఈదులకంటి కైలాస్,వనం వెంకన్న, పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేసిన

- సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య



**సంస్థాన్ నారాయణపురం, మే 16(క్రైమ్ మిర్రర్):** తీవ్రమైన ఎండల దృష్ట్యా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు శనివారం వడదెబ్బ తగలకుండా తగు రక్షణ చర్యలు చేపట్టారు. ఉపాధి హామీ పని ప్రదేశం వద్ద కూలీలకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య,పంచాయతీ కార్యదర్శి ఎస్. సంతోష్, ఆశా వర్కర్ రాచకొండ నాగమణి, ఫీల్డ్ అసిస్టెంట్ కోడూరు రాములు పాల్గొని కూలీలకు ప్యాకెట్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు కూలీలకు పలు కీలక సూచనలు చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలందరూ వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పనులు చేసుకోవాలని కోరారు. అలాగే, ఉపాధి హామీ నియమాల ప్రకారం కూలీలందరూ తప్పనిసరిగా ఉదయాన్నే పని వద్దకు రావాలని, ఉదయం మొదటి ఫోటో, మధ్యాహ్నం రెండో ఫోటో దిగిన తర్వాతనే ఇంటికి వెళ్ళవలసి ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామంలోని కూలీలందరూ అధిక సంఖ్యలో వచ్చి ఈ పనులను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా రెండోసారి జక్కలి రాజు యాదవ్ నియామకం

- మునుగోడులో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యం: రాజు యాదవ్

**సంస్థాన్ నారాయణపురం, మే 16(క్రైమ్ మిర్రర్):** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా జక్కలి రాజు యాదవ్ రెండోసారి నియమితులయ్యారు. తనపై నమ్మకంతో మరోసారి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జక్కలి రాజు యాదవ్ మాట్లాడుతూ.. మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న అరాచక, మోసపూరిత పాలనకు చరమగీతం పాడతామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మునుగోడు గడ్డపై కాషాయ జెండాను



రెపరెపలాడించడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి తెలంగాణ ప్రజల అభ్యున్నతి కోసం ఒక సైనికుడిలా పనిచేస్తానన్నారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల (ఓ.బి.సి) సంక్షేమం కోసం, పేదల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా అలుపెరగని పోరాటం చేస్తానని చెప్పారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తూ, నాయకత్వం అప్పగించిన ప్రతి బాధ్యతను క్రమశిక్షణతో నెరవేరుస్తానని రాజు యాదవ్ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు , ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు యాదవ్, డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, ముఖ్య నేత డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అల్లందేవిచెరువు పల్లె దవాఖానకు వైద్యుడిని నియమించాలి

**సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్**



**సంస్థాన్ నారాయణపురం, మే 16(క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని అల్లందేవిచెరువు గ్రామ పల్లె దవాఖానలో వైద్య సేవలు సక్రమంగా అందించేందుకు వైద్యుడిని నియమించాలని గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ మండల వైద్యాధికారి రవీనాకి వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలు ప్రస్తుతం వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని,ముఖ్యంగా వృద్ధులు,గర్భిణీలు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ వివరించారు.గ్రామానికి క్రమం తప్పకుండా వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి రవీనా సానుకూలంగా స్పందించి, పై అధికారులతో మాట్లాడి అల్లందేవిచెరువు గ్రామానికి వారానికి కనీసం రెండుసార్లు వైద్యుడిని పంపించి గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# క్రీడలు జీవితానికి క్రమశిక్షణ నేర్పిస్తాయి

**సమ్మర్ క్యాంపులో కర్నాటి నాగేంద్ర ప్రసాద్**

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 16:** విద్యార్థులు ప్రతిరోజూ క్రీడలను అలవాటుగా చేసుకుంటే శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధితో పాటు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని నల్గొండ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ కర్నాటి నాగేంద్ర ప్రసాద్ అన్నారు.మిర్యాలగూడలోని బీజేపీ గ్రౌండ్స్‌లో ఎన్‌వీఆర్, బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపు 16వ రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడల్లో రాణించే విద్యార్థులు చదువులోనూ మెరుగైన ఫలితాలు సాధిస్తారని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని క్రీడలు అలవర్చుతాయని పేర్కొన్నారు.తనకు 74 ఏళ్ల వయస్సు వచ్చినప్పటికీ ఆరోగ్యంగా ఉండటానికి క్రీడలే ప్రధాన కారణమని చెప్పారు. సమ్మర్ క్యాంపుతో మాత్రమే పరిమితం కాకుండా ప్రతిరోజూ క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గూడూరు లక్ష్మణ్, ఆర్గనైజర్ కన్నెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, కోచ్‌లు నాగరాజు, గడగోజు అశోక్ చారి, లక్ష్మణ్, సతీష్, నాగు నాయక్, శ్రీనాథ్, వంశీ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మెడికల్ షాపులు బంద్ కు సహకరించాలి

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ( ఏఐఓసీడీ ) ఇచ్చిన దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ పిలుపులో భాగంగా మే 20న మండలంలో చేపట్టనున్న మెడికల్ షాపుల బందుకు ప్రజలందరూ సహకరించాలని మంగపేట మండల మెడికల్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బర్ల సంజీవరెడ్డి కోరారు. మే 20న మండలంలో మెడికల్ షాపులు బంద్ విషయంపై మంగపేట మండల మెడికల్ షాప్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మంగపేట తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తోట రవీందర్ కు, మంగపేట పోలీస్ స్టేషన్ లో మంగపేట సెకండ్ యస్ఐ. శ్రీకాంత్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బర్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కేంద్రం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్‌లో నకిలీ, ప్రమాదకర మందులు సరఫరా చేస్తున్నారని, ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని ఆన్‌లైన్ లో మందుల అమ్మకాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని,కార్పొరేట్ కంపెనీలు భారీ డిస్కౌంట్లను ఆపాలని, కల్తీ ఔషధాలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. నియంత్రణ లేని ఆన్‌లైన్ విక్రయాల వల్ల రోగుల ఆరోగ్య భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల మెడికల్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు బర్ల సంజీవరెడ్డి , ప్రధాన కార్యదర్శి సామల సాంబశివరావు, కోశాధికారి వి.శ్రీనివాసరెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# పెంచి పెట్రోల్ డీజిల్ ధరలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం వెంటనే తగ్గించాలి

**కడ్తాల్ యూత్ కాంగ్రెస్ నాయకుల డిమాండ్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):**కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ శనివారం కడ్తాల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోస్ రవి ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అభినవ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, యువజన నాయకులు మాట్లాడుతూ.. సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మోపిన ఈ అదనపు భారాన్ని నిరసిస్తూ ఇంధన ధరల పెంపు వల్ల రవాణా రంగం ఏ విధంగా కుదేలవుతుందో తెలియజేసేందుకు ఆటోకు తాళ్లు కట్టి, చేతులతో రోడ్డుపై గుంజుతూ వినూత్నంగా నిరసన తెలియచేశామన్నారు. పెట్రోల్, డీజిల్ కొట్టించలేక వాహనాలను ఇలాగే లాక్కోవాల్సిన పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని వారు మండిపడ్డారు. అయిదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే వరకు ధరలు పెంచకుండా డ్రామాలు ఆడిన బిజెపి ప్రభుత్వం, ఓటింగ్ ముగియగానే లీటరుకు రూ. 3 మేర పెంచి ప్రజల నడ్డి విరిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు రోజువారీ జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్న సమయంలో ప్రభుత్వ విధానాలు ప్రజలకు ఉపశమనం కలిగించేలా ఉండాలని, కానీ ప్రస్తుతం ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందన్నారు. రైతు పొలం దున్నాలన్నా ఖర్చు, కార్మికుడు పని చేయాలన్నా ఖర్చు, చిన్న వ్యాపారి వ్యాపారం కొనసాగించాలన్నా ఖర్చు పెరుగుతోందని, దీనివల్ల సామాన్య ప్రజల జీవన వ్యయం మరింత పెరుగుతోందని తెలిపారు. డీజిల్ ధరల పెంపు వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతాయని, సామాన్యుడు బతికే పరిస్థితి లేదని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరల సాకుతో ప్రజలను దోచుకోవడం బిజెపికి అలవాటుగా మారిందని విమర్శించారు. ప్రజల కష్టాలను గుర్తించకుండా పాలన కొనసాగిస్తే ప్రజాస్వామ్యంలో ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభినవ్ రెడ్డి, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, మండల ఉపాధ్యక్షులు వినోద్ నాయక్, వార్డు సభ్యులు భానుకిరణ్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ నాయక్, ముద్వీన్ గ్రామ అధ్యక్షుడు జగన్, నాయకులు మూడ రవి, చెగురి మహేష్, రమేష్, శ్రీకాంత్, గంజి చంద్రశేఖర్, కందికంటి ప్రవీణ్ గౌడ్, బోసు మహేష్, సాయి గౌడ్, ఆకాష్ గౌడ్, శ్రీను, లక్ష్మణ్, సేవ్యా, నరేష్, భాస్కర్, శివ, మహేష్, కుమార్, సూర్య తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోలు డీజిల్ ధరల పెంపును ఉపసంహరించుకోవాలి

**దేప శ్యాంసుందర్ ముదిరాజ్**

**చౌటుప్పల్, మే 16,క్రైమ్ మిర్రర్ :** పెట్రోల్,డీజిల్‌పై రూ.3లు పెంచి సామాన్య,మధ్యతరగతి ప్రజలపై భారం వేయడాన్ని దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఖండించారు. దేశంలో సరిపడా చమురు నిల్వలున్నాయని ఇప్పటిదాకా నమ్మబలికిన కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తికాగానే చమురు ధరలు పెంచి ప్రజలను మరోసారి మోసం చేసిందన్నారు. మోదీ పొదుపు చర్యలు ప్రకటించడానికి అసలు కారణం ధరల పెంపుదల కోసమేనని అన్నారు. ఇప్పటికే వంట గ్యాస్ 50లు,కమర్షియల్ గ్యాస్ దాదాపు రూ.1000లు పెంచడం వలన సామాన్య మధ్యతరగతి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.చిన్న టిఫిన్ సెంటర్లు,హోటళ్లు మూతపడి ఉపాధి లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పుడు చమురు ధరలు పెంచడం వలన రవాణా రంగంపై పెనుభారం పడనుందని అన్నారు. అంతిమంగా పేద ప్రజలు ధరలు భారం మోయవలసి వస్తుందని, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను ఉపసంహరించాలని దేప శ్యాంసుందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.



# పొదుపు పేరుతో ప్రజలను మోసం చేస్తున్న మోడీ

**ప్రజలను సౌకర్యాలు తగ్గించుకోమని తాను మాత్రం విదేశాలు తిరుగుతుండ్రు**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు**

**భువనగిరి, మే 16(క్రైమ్ మిర్రర్):** పొదుపు పేరుతో ప్రజలను బిజెపి మోడీ ప్రభుత్వం మోసం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు విమర్శించారు. ప్రజలను సౌకర్యాలు తగ్గించుకోమని చెప్పి విదేశాల్లో మోడీ ఎంజాయ్ చేస్తున్నాడని వారు ఎద్దేవ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సుందరయ్య భవన్, భువనగిరిలో జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వాతంత్ర భారతావనిలో పేదలు మరింత పేదలుగా ధనికులు మరింత ధనికులుగా పెరిగిపోతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల గ్రామీణ వ్యవసాయ కూలీలు, పేదలు పని దొరకక కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మోడీ అధికారం చేపట్టిన తర్వాత పోరాడి సాధించుకున్న అనేక హక్కులు, చట్టాలు కాల రాయబడుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకంగా ఉపయోగపడే ఉపాధి హామీ పనిని విబి- జి రామ్ జి పథకముగా మార్చి చట్టానికి ఉరేశారని అన్నారు. రోజురోజుకు కార్పొరేటికరణ, ప్రైవేటీకరణ పెరగడం వల్ల రిజర్వేషన్లు మొత్తం పోయి పేదలకు ఉన్న కాస్త ప్రభుత్వ ఉద్యోగాలు కూడా అందే పరిస్థితిలో లేవని అన్నారు. వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పుల వల్ల వ్యవసాయ కూలీలు వ్యవసాయతర కార్మికులుగా మారారని వారందరికీ ఉపాధి కోసం సమగ్ర చట్టాన్ని తీసుకొచ్చి పెరుగుతున్న దరుల కనుగుణంగా కనీస వేతనాల చట్టాన్ని ప్రభుత్వం ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో దేశవ్యాప్తంగా పేదల సమస్యల పరిష్కారం కోసం, భూ పంపిణీ కోసం, ఉపాధి రక్షణ కోసం అన్ని వర్గాలను సమీకరించి పోరాటాలను కొనసాగిస్తామని వారు తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ తెలంగాణ



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభలు రామన్నపేట మండల కేంద్రంలో మే 18, 19 తేదీలలో నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా మే 18న సాయంత్రం భారీ బహిరంగ సభ, 19న ప్రతినిధుల మహాసభ జరుగుతుందని ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి. జహంగీర్, వివిధ ప్రజా సంఘాల నాయకులకు కూడా పాల్గొంటున్నారని తెలిపారు. బహిరంగ సభలో, ప్రతినిధుల మహాసభలో వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, గుంటూరు శ్రీనివాస్ చారి, సల్లూరి కుమార్, కూకుట్ల చుక్కాకుమారి జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, బోయ యాదయ్య, చింతకాయల నరసింహ, కొండాపురం యాదగిరి, శ్రీనివాసరావు, రాపోతు పద్మ, మానే సాలయ్య, బొల్లేపల్లి కిషన్, ఎర్ర ఊషయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీకి పాల్పడిన వారిని ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలి

**మళ్లీ పరీక్ష రాసే విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలి**

**మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నీట్ పరీక్ష గ్రేస్ పేపర్ ను లీక్ చేసిన ఉద్యోగులను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలని, అందుకు సహకరించిన పలు పార్టీల నేతలను పదవి నుండి తొలగించాలని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో 2021, 2024 సంవత్సరాలలో రెండుసార్లు నీట్ పేపర్ లీకేజీ కావడం జరిగిందని, 2026 లో కూడా ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీటి పరీక్ష నిర్వహించే విధానం నుండి తప్పుకోవాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి అలాగే రాజస్థాన్ విద్యాశాఖ మంత్రి నీట్ పరీక్ష లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని ఆయన అన్నారు. దేశంలో 22 లక్షలు, రాష్ట్రంలో 72 వేల పైచిలుకు విద్యార్థులు నీట్ పరీక్ష రాశారని, వారికి ప్రభుత్వాలు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ఉత్తరాది విద్యార్థులకు అనుకూలంగా వ్యవహరించేందుకు నీట్ పేపర్ లీక్ చేశారని, దక్షిణాది విద్యార్థులకు అప్పటి నుండి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ లీకేజీ లతో సమయం, డబ్బు వృధా కావడంతో పాటు మరింత ఆందోళన చెందాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు ఆవేదనకు, ఆందోళనకు గురికాకుండా మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృత్తం కాకుండా కేంద్ర ప్రభుత్వం , పలు రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని అన్నారు. ఇప్పటికైనా ఈ లీకేజీల నుండి గుణపాఠం నేర్చుకుని భవిష్యత్తులో జరిగే పోటీ పరీక్షలను లీకేజీ కాకుండా చూడాలని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య పేర్కొన్నారు.

# సీసీ రోడ్ పనులు ప్రారంభం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి మున్సిపాలిటీలోని 15వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన సీసీ రోడ్డు పనులను శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ శానావాజ్ ఖాన్,15 వ వార్డు కౌన్సిలర్ కుడుముల అస్మితా చంద్రకాంత్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్ లు రాజేష్ కుమార్, గణేష్ యాదవ్, రమాకాంత్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఖలీల్, నాయకులు ఖుద్దుస్, జమ్ముల శ్రీకాంత్, శ్రీకాంత్, శివ కుమార్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపి రెడ్డి కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పొందిన వారు రేగు చిన్న మల్లయ్య 60,000 బల్గూరి నవ్య 36,000 బెలిదే స్వరూప 14,500లకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారగోని నరసింహ చిలుగూరి సత్తిరెడ్డి కాసుల వెంకటేశం వంగాల అశోక్ గౌడ్ ఎమ్మె మల్లేశం ఎండి సయ్యద్ బాబా చిర్ర చందు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం తూకంలో జరిగే దోపిడిని అరికట్టాలి

**రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి**

**చౌటుప్పల్, మే 16, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ధాన్యం కొనుగోలు తూకంలో జరిగే దోపిడీని అరికట్టాలని శనివారం రైతు సంఘం నాయకులు, రైతులు, ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా బూర్గు కృష్ణారెడ్డి మాట్లాడుతూ...రైతులు అష్ట కష్టాలు పడి పండించినటువంటి పంటను మార్కెట్కు తీసుకువస్తే ధాన్యం తూకం వేసేటప్పుడు రైతులను మోసం చేస్తున్నారని అన్నారు.రైతులు ధర్నా నిర్వహించి ధాన్యం జోకే కాంటాలను పట్టుకోగా ఒక్క లారీ లోనే 3 క్వింటాళ్ల 70 కిలోల ధాన్యం తూకంలో తేడా వచ్చిందని నిలదీయడం జరిగిందన్నారు. రైతులు మార్కెట్ యార్డులో నిరసన కార్యక్రమం నిర్వహిస్తే తాహసిల్దార్, ప్రభుత్వ అధికారులు వచ్చి తూకంలో జరిగే తేడాను సరి చేయడం జరిగిందన్నారు. ఏ సమయంలో అకాల వర్షాలు వస్తాయో తెలియక రైతులు ఆందోళనలో ఉన్నారాన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెలలు గడుస్తున్న ధాన్యం తరలించడానికి అధికారులు అశ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. మిల్లర్ల సమన్వయంతో ధాన్యాన్ని త్వరగా తరలించే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, తూకంలో ఎటువంటి తేడా వచ్చిన అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు చీర్క అలివేలు, బోరం నర్సిరెడ్డి, చీర్కా సంజీవరెడ్డి, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, కొండే శ్రీశైలం, బోయ యాదయ్య, పొట్ట శ్రీనివాస్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పెంచిన పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి

- ప్రజలపై మోదీ ప్రభుత్వ భారాలను వ్యతిరేకించండి
- సిపిఎం,సిపిఐ పార్టీల రాస్తారోకో

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** బిజెపి నేతృత్వంలో కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ పై 3-39, డీజిల్ పై 3-27, సిఎన్జి పై 2 రూపాయలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం,సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో శనివారం వలిగొండ మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు.ఈసందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి లు మాట్లాడుతూ బిజెపి నేతృత్వంలో దేశంలో కొనసాగుతున్న కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం పెట్రోల్,డీజిల్, సిఎన్జి,మరియు వంట గ్యాస్ పై పెంచిన ధరలను ప్రజలందరూ వ్యతిరేకించాలని వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన అనంతరం పెట్రోల్,డీజిల్,ధరల్ని పెంచడం మోడీ ప్రభుత్వ నియంతృత్వ విధానాలకు నిదర్శనం అన్నారు.ఇప్పటికే 14 కిలోల వంట గ్యాస్ పై 60 రూపాయల అదనపు భారం పడుతుందని మరోవైపు ఈ ధరల పెరుగుదల సామాన్యుల నడ్డి విరిచే విధంగా ఉందన్నారు,దేశంలో మోడీ ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు, పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరల భారమే కాకుండా వీటి వల్ల మరిన్ని వస్తువుల ధరలు పెరిగి పేద మధ్యతరగతి సామాన్య ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తాయన్నారు. ఈ ధరల పెరుగుదల వల్ల ద్రవయోల్బణం పెరిగి ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బ తినే ప్రమాదం



ఉందన్నారు.దీని ద్వారా ప్రజల యొక్క జీవనంపై తీవ్రమైన పరిణామాలను చూపుతుందన్నారు, దేశంలో నాయకత్వ సంక్షోభానికి దూర దృష్టి లోపానికి ఈ ధరల పెరుగుదలనే నిదర్శనమని వెంటనే ప్రజలపై భారాలువడే ఈ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.ప్రజలందరూ ఈ ధరల పెరుగుదలను వ్యతిరేకించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం, సిపిఐ పట్టణ కార్యదర్శి సల్వాది రవీందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేములనాగరాజు, సిపిఎం, సిపిఐ పట్టణ నాయకులు శీలంఇందిర, కొందూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య,చొప్పరి వెంకటేశం, మైసోల్ల నరేందర్, యాదయ్య, గుండెగాని, నాగరాజు, ఎల్లంకి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు యువకుడు మృతి

- బావిలో నుంచి మృతదేహాన్ని వెలికితీసిన ఫైర్ సిబ్బంది

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(ఊర్కొండ):** ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామ శివారులో శనివారం విషాదం చోటుచేసుకుంది. సరదాగా బావిలో ఈతకు వెళ్లిన కాలే అనిల్ (20) అనే యువకుడు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు, అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చౌదరపల్లి గ్రామానికి చెందిన కాలే అనిల్ (తండ్రి కృష్ణయ్య), ఊర్కొండపేట గ్రామ పంచాయతీ కార్మికురాలైన తన పెద్దమ్మ (తల్లి చెల్లెలు) వర్కల మల్లమ్మ వద్ద ఉంటూ ఇక్కడే విద్యాభ్యాసం కొనసాగిస్తున్నాడు. శనివారం అనిల్ తన సోదరులు, స్నేహితులతో కలిసి ఊర్కొండపేట శివారులోని ఒక బావికి ఈత కొట్టడానికి వెళ్లాడు. ఆ సమయంలో సదరు బావిలో సుమారు 30 మందికి పైగా ఈత కొడుతున్నారు. అందరితో కలిసి దాదాపు గంటపాటు ఈత కొట్టిన అనిల్, అకస్మాత్తుగా నీటిలో మునిగిపోయాడు. ఎంతసేపటికీ అనిల్ కనిపించకపోవడంతో తోటి మిత్రులు బావిలో గాలించారు. ఆచూకీ లభించకపోవడంతో వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.ఢఘటనా స్థలానికి



చేరుకున్న పోలీసులు కల్వకుర్తి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. కల్వకుర్తి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బంది తక్షణమే బావి వద్దకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. బావి లోతు నుంచి అనిల్ మృతదేహాన్ని బయటకు వెలికితీశారు. చేతికి అందిన కొడుకు శవమై తేలడంతో బావి వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ప్రతిభ విద్యార్థులను సన్మానించిన అడిషనల్ కలెక్టర్

**చౌటుప్పల్, మే 16, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర విద్యా వారోత్సవాల్లో భాగంగా 2026 పదవ ఫలితాల్లో జిల్లా స్థాయి మొదటి ర్యాంక్ సాధించిన చౌటుప్పల్ మండలం,కుంట్ల గూడెం జడ్పీహెచ్ఎస్ కు చెందిన విద్యార్థిని మైథిలిని , తంగడపల్లి జడ్పీహెచ్ఎస్ ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన మనస్విని, లక్కారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు గాయత్రి,కేతన లను శనివారం యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ..విద్యార్థులు చదువులలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువారావు, కుంట్లగూడెం



జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఎలిజబెత్ ,తంగడపల్లి జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు భార్గవి, ఆదర్శ పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయురాలు సరస్వతి, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## రైస్ మిల్లును తనిఖీ చేసిన ఎంపీడీవో

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలోని వాసవి రైస్ మిల్లును ఎంపీడీవో జలంధర్ రెడ్డి సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా మిల్లులో జరుగుతున్న లోడింగ్ మరియు అన్‌లోడింగ్ ప్రక్రియలను పరిశీలించి,వాటిని మరింత వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే స్టాక్ రిజిస్టర్ ట్రాన్స్‌పోర్టేషన్ లాగ్‌బుక్ రిజిస్టర్‌లను తనిఖీ చేయగా ఎటువంటి అవకతవకలు లేవని గుర్తించారు.రోజువారీ సీరియల్ నంబర్,లారీ టోకెన్ ప్రకారం అన్‌లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## మహిళ కమిషన్ సభ్యురాలికి బీరంగూడ గ్రామ కమిటీ ఘన సన్మానం



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 16:** మహిళ కమిషన్ సభ్యురాలిగా నియమితులైన బీరంగూడ గ్రామానికి చెందిన శశికళ యాదవ రెడ్డిని బీరంగూడ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామ అధ్యక్షుడు అడెల్లి రవీందర్ నాయకత్వంలో శాలువా, పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బీరంగూడ గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రామ అభివృద్ధికి తాను సంపూర్ణ సహకారం అందిస్తానని శశికళ యాదవ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అనురుద్ రెడ్డి, యాదవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిన్నా వీరేష్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, నక్కల కిష్టయ్య, కోశాధికారి బంటు శివ, కార్యదర్శి బంటు రమేష్, సభ్యులు ఎడ్ల అశోక్, బంటు ప్రవీణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథ్ యాదవ్ విశిష్ట సేవలు అందించాలి

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమితులైన మారబోయిన రఘునాథ్ యాదవ్‌ను యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు , చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్, సాంబశివరావు, శరత్, రాధాకృష్ణ, ప్రవీణ్, వంశీ, శివ మరియు ఇతర సభ్యులతో కలిసి, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ రఘునాథ్ యాదవ్ సమాజ సేవలో విశిష్ట సేవలు అందిస్తూ, యాదవ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం గౌరవ సూచకంగా శాలువాతో సన్మానించి, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతకు ప్రతీకగా మొక్కలను అందజేశారు.



# కల్వకుర్తి యువత అంతర్జాతీయ స్థాయి ఉద్యోగాల సాధన కోసం

**అంతర్జాతీయ రిక్రూట్మెంట్ సంస్థ ప్రతినిధులతో సమావేశమైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి ప్రాంత యువతకు అంతర్జాతీయ ఉపాధి అవకాశాల కల్పన కోసం టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దుబాయ్‌లో ప్రముఖ గ్లోబల్ రిక్రూట్‌మెంట్ సంస్థ ప్రతినిధులను కలిసి కల్వకుర్తికి రావాలని ఆహ్వానించారు. యువతకు దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రముఖ అంతర్జాతీయ రిక్రూట్‌మెంట్ మరియు హ్యూమన్ రిసోర్స్ సంస్థ ఃఖఅంతీఃఖ ఎబఃఖఅ =వంశీబతీఎవం జశీఅంబశ్రీఃఖఅఎం ప్రతినిధులను శనివారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఐటీ మరియు నాన్-ఐటీ రంగాల్లో నైపుణ్యం కలిగిన అభ్యర్థులకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఈ సంస్థ, దుబాయ్‌తో పాటు అమెరికా మరియు యూరప్ దేశాల్లో కూడా తన సేవలను విజయవంతంగా విస్తరించిందని, ముఖ్యంగా సాఫ్ట్‌వేర్, ఇంజినీరింగ్, టెక్నికల్, అడ్మినిస్ట్రేటివ్, కార్పొరేట్ మరియు పలు ప్రొఫెషనల్ రంగాల్లో నిపుణుల నియామకంలో సంస్థకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ప్రాంత యువతలో ఉన్న ప్రతిభ, నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలపై ఉన్న ఆసక్తి గురించి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సంస్థ ప్రతినిధులకు వివరించి, సరైన శిక్షణ, మార్గదర్శకంతో అవకాశాలు కల్పిస్తే గ్రామీణ ప్రాంత యువత కూడా అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని ఆకాంక్షించారు. రాబోయే కొన్ని నెలల్లో కల్వకుర్తి ప్రాంతాన్ని సందర్శించి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక జాబ్ డ్రైవ్స్ నిర్వహించాలని సంస్థ ప్రతినిధులను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆహ్వానించారు. త్వరలో కల్వకుర్తి ప్రాంతంలో ఐటీ మరియు నాన్-ఐటీ రంగాలకు సంబంధించిన ఉపాధి అవకాశాలపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా సంస్థ ముందుకొచ్చినట్లు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తో పాటు, ప్రముఖ రిక్రూట్మెంట్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


# చెరువులో గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జిల్లెలగూడ డివిజన్‌లో ఉన్న చందనం చెరువులో గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో చెరువుల సుందరీకరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ చెరువుల పరిరక్షణను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. చెరువులు మురికి కూపాలుగా మారిపోతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని, గుర్రపు డెక్క విపరీతంగా పెరగడంతో దోమల సమస్య అధికమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎన్నిసార్లు అధికారులకు ఆదేశాలు ఇచ్చినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా పరిస్థితి కొనసాగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న అన్ని చెరువులను శుభ్రపరచి, గుర్రపు డెక్క తొలగించి, చెరువుల సుందరీకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, శానిటేషన్ డీఈ, శానిటేషన్ ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా తో ఉపాధి పొందిన నిరుద్యోగులు

**ప్రభుత్వానికి కళాశాల ప్రిన్సిపల్ శర్వాణి**




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** జాబ్ మేళాలను నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకొని తమ విద్యా అర్హతకు అనుగుణంగా ఉద్యోగం సాధించి స్థిరపడాలని కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శర్వాణి సూచించారు. కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శర్వాణి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉద్యోగమేళాలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కాయని అన్నారు. హైదరాబాదులోని నిర్మాణ్ ఆర్గనైజేషన్, ముత్తూట్ ఫైనాన్స్, చోళ కంపెనీ, కేఎల్ గ్రూపు, ఫైస్టార్, ఫ్యాక్స్ కం, ట్రెండ్స్, జియో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 40 మందికి పైగా తుక్కుగూడ కల్వకుర్తి పరిసర ప్రాంతాల్లో ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. ఉద్యోగమేళా ద్వారా ఉపాధి అవకాశాలు పొందినందుకు నిరుద్యోగ అభ్యర్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అకాడమీ ఆర్గనైజర్ డా. రాజు, కృష్ణ ప్రసాద్, ఝఖజ మెంటర్ రామకృష్ణ, అధ్యాపకులు అధ్యాపకేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు కృత్రిమ మేదస్సు, నవకల్పన, సాంకేతికతపై అవగాహన

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** విద్యా వారోత్సవాల్లో భాగంగా కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కృత్రిమ మేధస్సు, విద్యార్థుల నైపుణ్యాలపై ప్రిన్సిపల్ శర్వాణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలతో పాటు నవకల్పనలతో కూడిన సాంకేతికతను పెంపొందించుకోవాలన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, బ్యాంకింగ్, ఫైనాన్స్, రవాణా, వినోదం, భాష, కమ్యూనికేషన్లలో కృత్రిమ మేధస్సు లాభనష్టాలను వాటి ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. అవగాహన కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.




# కార్మికులు పోరాడి హక్కులను సాధించుకోవాలి...!

**ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు భూమేశ్వర్.**



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ పిలుపునిచ్చారు. పెగడపల్లి మండలం వెంగళాయిపేట గ్రామంలో శనివారం నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో ఆయన ప్రసంగించారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటిని 4 లేబర్ కోడ్‌లుగా మార్చడం కార్మికులను మళ్లీ బానిసత్వంలోకి నెట్టడమేనని భూమేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని, కార్మిక సంక్షేమ చట్టం ద్వారా తమ హక్కులను కాపాడుకోవాలని కోరారు. వెంగళాయిపేట భవన నిర్మాణ గ్రామ నూతన కమిటీని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాచర్ల నరేష్, ఉపాధ్యక్షులుగా శ్రీరామ్ పోచయ్య, సుంకే ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్ నర్సయ్య, సంయుక్త కార్యదర్శిగా రాచర్ల రాజయ్య,తోట గంగాధర్, కోశాధికారిగా, తోట జలంధర్,కార్యవర్గ సభ్యులుగా సుంకే లక్ష్మీరాజం,రాచర్ల శ్రీను కొత్తూరి నర్సయ్య, ఆత్మకూరి దేవయ్య, బాలే చంద్రయ్య, నాంపెల్లి శ్రీను, బొల్లి నర్సయ్య, ఆత్మకూరి పెద్దోళ్ల నర్సయ్య, ఆత్మకూరి ఎల్లయ్య,ఈ కార్యక్రమంలో (ఏఐటీయూసీ ) భవనిర్మాణ కార్మిక సంఘం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగారపు ప్రవీణ్, (ఎ.ఐ.టి.యు.సి )మండల అధ్యక్షులు రాచర్ల సురేష్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆత్మకూరి రాజేష్,సందరగిరి గోపి తదితరులు పాల్గొన్నారు.


# మెగా మెడికల్ క్యాంపుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఆహ్వానం..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** ఈ నెల 23వ తేదీన మియాపూర్ బీకే ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్న మెగా మెడికల్ క్యాంపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, ఇన్ఫర్మేషన్, పబ్లిక్ రిలేషన్స్ శాఖల మంత్రి, ప్రజాసేవా పంథాలో అగ్రగామి నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. సమాజంలోని ప్రతి వర్గ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ మెగా మెడికల్ క్యాంపులో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు, ఆరోగ్య సూచనలు, ఉచిత వైద్యం, అవసరమైన మందులను అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు , శరత్ , రాధాకృష్ణ , ప్రవీణ్ , వంశీ , శివ , ఇతర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ పూర్తి సహకారాన్ని అందించారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు అండ

బాధిత కుటుంబానికి రూ.33 వేల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..



**క్రైమ్ మిర్రర్ (రంగారెడ్డి ప్రతినిధి):** నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆరోగ్య భద్రతగా మారిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం మాడ్గుల మండలం ఫిరోజ్‌నగర్ గ్రామానికి చెందిన కొప్పుల శ్రీశైలం అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.33 వేల ఆర్థిక సహాయ చెక్కును ఎమ్మెల్యే బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్సలు పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమేష్, గోసుల వెంకటేష్ యాదవ్, సీత పెద్దయ్య, కూకుట్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అలరించినా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భరతనాట్యం మరియు ఒడిస్సి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. వెస్ట్ బెంగాల్ నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారుడు శ్రీ ధృబ్ భట్టాచార్య తన ప్రదర్శనలో గణేశా స్తుతి , వర్ణం మరియు తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. బెంగళూరు నుండి విచ్చేసిన ఒడిస్సి నృత్య కళాకారిణి శ్రీమతి సౌమి లలిత్ శిష్య బృందం ఒడిస్సి నృత్య ప్రదర్శనలో పంచదేవి కృతి, శ్రీ లక్ష్మి నరసింహ ధ్యానం, స్థాయీ, నవ దుర్గ, శ్రీ హరి స్తోత్ర, హర హర శంకర, మోక్ష అంశాలను కళాకారులూ లిఖిత, అన్విత , గుణశ్రీ, శాన్వి, పురస్కృత, తనుశ్రీ, గగన లు ప్రదర్శించి మెప్పించారు.



# విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి

- ప్రతి విద్యార్థికి మంచి విద్యను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం... ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి
- విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం.. యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు
- ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి... జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ





**యాదాద్రి జిల్లా,మే 16, క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్య విజయోత్సవం 2025-26 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... ముందుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు పదవ తరగతి అనేది జీవితంలో ఎదిగేందుకు మొదటి మెట్టు అయినందున ఇంతటితో విద్యార్థులు తమ కష్టాన్ని ఆపకుండా ఇంకా కష్టపడి జీవితంలో చదివితే భవిష్యత్తులో ఒక గౌరవప్రదం పొందే అవకాశం విద్యార్థులకు కలుగుతుందన్నారు. విద్యార్థులు మరింత మెరుగుపడే విధంగా కష్టపడి చదివి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో వ్యతిరేకంగా ఉద్బోధన కు ప్రభుత్వ విద్యార్థులు కనబరిచిన ఉత్తీర్ణత ఫలితాలు ఒక నిదర్శనం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి మంచి విద్య అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. జిల్లాలో ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అద్భుతమైన ఉత్తీర్ణత ఫలితాలు రికార్డు స్థాయిలో జిల్లా, మండల స్థాయిలో సాధించినందుకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలు అధికంగా జిల్లాలో 98.30% శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలో 500 మార్కులు పై బడినవారు తక్కువ సంఖ్యలో ఉన్నారని,అదే ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థుల సంఖ్య ప్రైవేటు పాఠశాలలు కంటే ఎక్కువ మంది విద్యార్థులు అధికంగా సాధించారన్నారు. ప్రభుత్వం రానున్న రోజుల్లో విద్యారంగం మార్పు కొరకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టనుందన్నారు. ప్రభుత్వం విద్యపై పెద్దపీట వేసి విద్యారంగంలో మార్పు తేవడానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, నియోజకవర్గస్థాయిలో పబ్లిక్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పన తదితర వాటిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గతంలో పోలిస్తే ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు , రెసిడెన్షియల్ హాస్టల్స్ ఎక్కువ సంఖ్యలో పేద విద్యార్థులు చదువుకునేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రీ ప్రైమరీ, ఇంగ్లీష్ మీడియం వంటి సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో కల్పించభోతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఒక లీడర్ షిప్ గా తీసుకొని ముందుకు పోతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివించే తల్లిదండ్రులు మండలాలలో ఇతర తల్లిదండ్రులకు ఒక నిదర్శనమని వారు విద్యార్థి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఇంతటితో సంతృప్తి చెందకుండా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

**-విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వెన్నుముకలా ఉంటున్నారు : అడిషనల్ కలెక్టర్**

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ.... విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య కారణమైన విద్యార్థులకు ముందుగా అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వం క్యాష్ అవార్డ్స్, విద్యార్థి ,తల్లిదండ్రులకు సన్మానం చేయాలని ఆదేశించనైనదన్నారు. మన జిల్లాలో జిల్లా స్థాయిలో కనబరిచిన విద్యార్థులే కాకుండా మండల స్థాయి 1,2,3 వ స్థాయి టాపర్ల విద్యార్థులను కూడా ఎంపిక చేసి వారిని వారి తల్లిదండ్రులను సన్మానించాలని విద్యాశాఖ వినూత్న కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు ఒక బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు. నేను కూడా ఒక ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇప్పుడు ఒక ఉన్నత స్థాయిలో ఉన్నానని ఇది ఒక నిదర్శనంగా తీసుకొని ప్రతి ఒక విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అదనపు కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన, మౌలిక సదుపాయాలు, సన్న బియ్యం , మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల జీవితానికి ఒక వెన్నుముకల ఉంటూ వారి చదువుకు అవసరమైన అన్ని సూచనలు చేస్తారన్నారు. మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత కనబరిచిన విద్యార్థుల ఫోటోలను కరపత్రాల పై ప్రచురించి ప్రభుత్వ పాఠశాల లో ఉత్తమ ఫలితాలు సాధించిన విషయం ప్రతి ఒక్క తల్లిదండ్రులు, విద్యార్థులు నిదర్శనంగా తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జూన్ 2 నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థుల జ్ఞాపకశక్తి మెరుగు పరిచేందుకు ఉదయం అల్పాహారం కూడా మొదలుపెట్టనుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఉచితంగా పుస్తకాలు, షూ , స్కూల్ యూనిఫామ్ తదితరవి ప్రభుత్వం ఉచితంగా అందించి విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థులు పదో తరగతి ఫలితాలు ఒక ఇన్స్పిరేషన్ గా తీసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని కలెక్టర్ కోరారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్మీడియట్,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న రూ.10 వేల క్యాష్ అవార్డులు అందించి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. తదుపరి మండల స్థాయిలో మండలానికి 3 టాపర్లను ఎంపిక చేసిన 51 మంది విద్యార్థిని, విద్యార్థులను శాలువా మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. తదుపరి ప్రభుత్వ పాఠశాలలో 90% శాతం పైన ఫేస్ రికగ్నిజేషన్ కనబరిచిన ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి, టీజీవో అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సమన్వయ కమిటీల ఏర్పాటు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెలగూడ సామ యాదిరెడ్డి గార్డెన్స్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మండలాల వారీ సమన్వయ కమిటీలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, అలాగే ఎస్ఐఆర్ వంటి అంశాలపై సమర్థవంతమైన సమన్వయం సాధించేందుకు ప్రత్యేక కమిటీలను రూపొందించినట్లు, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, గ్రామ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు నాయకులు సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు, సమన్వయ కమిటీ సభ్యులు, వివిధ మండలాల పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**రామన్నపేట, మే 16(క్రైమ్ మిర్రర్):** రామన్నపేట మార్కెట్లలలో ధాన్యం పోసి 2నెలలు దాటిన ధాన్యం కొనుగోలు చేయట్లేదని యాదాద్రి భువనగిరిజిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేయాలని రైతు సంఘాలు పిలుపుమేరకు పెద్ద తుమ్మలగూడెం రైతుల ఆధ్వర్యంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, ఎడ్ల మహాలింగం బయలుదేరి రామన్నపేటకు వచ్చిన క్రమంలో అరెస్టు చేసి రామన్న పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం కలెక్టరేట్ వద్ద 11:30 కు ధర్నా చేయాలని రైతు సంఘాల పిలుపుమేరకు భువనగిరికి బయలుదేరుతున్న క్రమంలో పోలీసులు ఫోన్ లొకేషన్ ట్రాక్ చేసి రామన్నపేట పివిఎస్ మెయిన్ రోడ్డు వద్ద ఎస్సై నాగరాజు వారి బృందం20 మంది పోలీసులతో కలిసి అరెస్టు చేశారు సాయంత్రం 6 గంటలకు విడుదల చేశారు ఈ క్రమంలో రైతు సంఘం నాయకులకు పోలీసులకు వాగ్వాదం జరిగింది రోడ్డుపై నుండి రౌడీలను గూండాలను అరెస్టు చేసినట్టుగా బలవంతంగా గుంజుకొచ్చి అరెస్టు చేసే ప్రభుత్వానికి రానున్న రోజుల్లో రైతులే బుద్ధి చెప్తారు అన్నారు.రైతులు మాట్లాడుతూ మార్కెట్లలో ధాన్యం బోసి నెలలు గడుస్తున్న కొనకపోవడంతో వర్షాలతో ధాన్యం తడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, అమాలి వాళ్లను లారీలను పెద్ద మొత్తంలో అందుబాటులో ఉంచాలని రైస్ ధాన్యం స్టోరేజ్ కి గిడ్డంగులను ఏర్పాటు చేయాలని మిల్లుల దోపిడిని అరికట్టాలి క్వింటాలుకు ఐదారు కేజీలు కట్ చేస్తున్న రైస్ మిల్లులను సీజ్ చేయాలని,



కాంట వేసిన24 గంటల్లో రైతులకు డబ్బులు వేయాలని, అవినీతికి పాల్పడుతున్న అధికారులను తీసివేయాలని ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పి రైతులను అరిగోసలు పెడుతుంది అధికారంలోకి రాగానే రైతు డిక్లరేషన్ ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పి దాన్ని ఊసే లేదు రైతు బంధు కు మంగళం పలికి, రైతు కూలీల మాటే లేదు, రైతే రాజు చేస్తామని చెప్పి రైతులపైనే రాజకీయం చేస్తున్న ఈ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్తాం అన్నారు. కనుక వెంటనే ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలి ఎలాంటి కటింగ్ లేకుండా చూడాలి 24 గంటల్లో రైతుల అకౌంట్లో డబ్బులు పడేలా చేయాలని రైతులన్నారు ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం పాల్గొన్నారు.



## యువ శౌర్య సేన ఆధ్వర్యంలో గోవులకు గో గ్రాసం సేవా కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** కార్వాన్ రాధాకృష్ణ గోశాలలో సుమారు 40 గోవులు ఉండగా, వేసవి తీవ్రత, అధిక ఉష్ణోగ్రతలు మరియు వేడి గాలుల కారణంగా అవి వడదెబ్బతో అనారోగ్యానికి గురవుతున్నాయని గుర్తించిన యువ శౌర్య సేన సభ్యులు గోశాలకు పశుగ్రాసాన్ని అందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు మరియు వ్యవస్థాపకుడు రవీందర్ లంటు యాదవ్ మాట్లాడుతూ, ఆవు మనకు అమృతసమానమైన పాలను అందించే ప్రశాంత స్వభావం గల జంతువని తెలిపారు. ఆవుపాల నుండి పెరుగు, వెన్న, నెయ్యి, మజ్జిగ వంటి ఆరోగ్యకరమైన పదార్థాలు తయారవుతాయని చెప్పారు. ఆవు నెయ్యి ఆయుర్వేదంలో అనేక వ్యాధుల నివారణకు ఉపయోగపడుతుందని వివరించారు. అలాగే ఆవు పేడ, మూత్రం సహజ ఎరువులుగా ఉపయోగపడుతూ భూమిని సారవంతం చేస్తాయని, రసాయన పురుగుమందులకు బదులుగా వీటిని ఉపయోగించడం ద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండించవచ్చని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో ఆవును "గోమాత"గా భక్తితో పూజిస్తారని, శ్రీకృష్ణుడు గోపాలుడిగా వర్ణించబడిన విషయాన్ని గుర్తుచేశారు. గోమాతను పూజించడం అంటే ప్రకృతిని పూజించినట్లేనని, అందరూ కలిసి గోమాత సంరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పి. గంగాధర్, జాయింట్ సెక్రటరీ ఉష, సభ్యులు దస్తప్ప, విశాల్ చారి, గోశాల నిర్వాహకులు నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల ఆరోపణల నడుమ వేగవంతంగా సాగుతున్న వడ్ల కొనుగోలు ప్రక్రియ

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రంలో ప్రారంభ దశలో రైతులు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, ప్రస్తుతం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది. ముఖ్యంగా బార్దాన్ (గన్నీ సంచులు) కొరత కారణంగా రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయగా, స్థానిక కాంగ్రెస్ నాయకులు చొరవ తీసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయడంతో పరిస్థితి కొంత మెరుగుపడింది కొనుగోలు కేంద్రానికి తమ ధాన్యం తీసుకొచ్చిన రైతులు రోజుల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, గన్నీ సంచులు లేక ధాన్యం నిల్వ ఉంచడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని రైతులు వాపోతున్నారు. ఐకెపి సెంటర్ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి కారణంగానే ఈ సమస్య తలెత్తిందని రైతాంగం ఆరోపిస్తోంది. ఇక ప్రతిపక్ష పార్టీలు కొనుగోలు కేంద్రంలో అవ్యవస్థలు నెలకొన్నాయని విమర్శలు గుప్పిస్తున్న వేళ, స్థానిక కాంగ్రెస్ నాయకులు కేంద్రాన్ని సందర్శించి అధికారులతో మాట్లాడి కొనుగోళ్లను వేగవంతం చేయించే దిశగా చర్యలు చేపట్టారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం తూకాలు, రవాణా ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. దీంతో గత కొన్ని రోజులుగా నిలిచిపోయిన కొనుగోళ్లు మళ్లీ వేగం పుంజుకున్నాయని రైతులు చెబుతున్నారు. ఇంకా గన్నీ సంచుల కొరత పూర్తిగా తీరకపోయినా, అధికారులు తాత్కాలిక చర్యలు తీసుకుంటూ ధాన్యం కొనుగోళ్లు కొనసాగిస్తున్నట్లు సమాచారం. రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పట్ల మరింత చిత్తశుద్ధితో వ్యవహరించి, కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.